సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 11 డిసెంబర్ 2024 పేజీలు 8


ANDHRA STATE INAUGURATE

Nehru's Appeal For Unity

SOLEMN FUNCTION AT KURNOOL

Prakasam Cabin
Sworn

SANJIVA RE
DEPUTY CH

Sanjivayya, Koti R
Tenneti, Rest of

TRIVEDI ASSUMES OFFICE

విశాలాంధ్ర ఉద్యమం



## స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల కాలెండర్-2025

**DSC,TET General English - SSC, RRB, REASONING**



కరెంట్ అఫైర్స్







ఎకానమి

ఏపీపీఎస్సీ
పరీక్షల ప్రత్యేకం
ఆధునిక ఆంధ్రప్రదేశ్ చరిత్ర

# విశాలాంధ్ర ఉద్యమం - ప్రత్యక్ష ప్రశ్నలు

**1. విశాలాంధ్ర ఏర్పాటు ఆలోచనను తొలుత ఆ దిశగా ప్రయత్నాలు చేసినవారు?**
1. కాంగ్రెస్ వారు 2. ప్రజాపార్టీ వారు
3. కమ్యునిస్టులు 4. జస్టిస్ పార్టీ వారు

**2. విశాలాంధ్ర ఉద్యమానికి మూలాధారం అయిన విషయం ఏది?**
1. హైదరాబాద్ ప్రాతిపదిక
2. తెలుగుభాష ప్రాతిపదిక
3. ఆంధ్రానాయకుల ఆసక్తి
4. తెలంగాణా పాగ పుల్లారెడ్డి చేసిన విస్తృత ప్రచారం

**3. ఆంధ్ర రాష్ట్రం ఎప్పుడు ముగిసిపోయి 1956లో ఆంధ్ర ప్రదేశ్‌గా ఏర్పాటు జరిగింది?**
1. 1953 2. 1956
3. 1951 4. 2014

**4. రాష్ట్రాల పునర్విభజన సంఘం అంటే ఫజుల్ అలి కమిషన్ అంటే మొదటి ఎస్.ఆర్.సి. ఏర్పడిన సంవత్సరం**
1. 1953 2. 1951
3. 1954 4. 1955

**5. 1949లో విశాలాంధ్ర మహాసభను విజయ వాడలో ప్రారంభించినవారు**
1. అయ్యదేవర కాళేశ్వరరావు
2. భోగరాజు పట్టాభి
3. న్యాపతి సుబ్బారావు
4. వీరెవరూ కాదు

**6. ఆంధ్ర-తెలంగాణా కలిస్తే ఏర్పడబోయే నూతన రాష్ట్రానికి విశాలాంధ్ర అని నామకరణం చేయాలని సూచించిన పత్రిక ఏది?**
1. ప్రజాశక్తి 2. నవయుగ
3. విశాలాంధ్ర 4. స్వరాజ్య

**7. పత్రికలు-ముద్రించబడే ప్రదేశాలు?**
ఎ. జనత - విజయవాడ
బి. సందేశం - మద్రాసు
సి. నగారా-తెనాలి
డి. జనవాణి - మద్రాసు
1. మొదటి రెండు నిజం
2. నాలుగూ నిజం
3. డి ఒక్కటే నిజం
4. 'బి' ఒక్కటే ఫాల్స్

**8. ఆంధ్రా విశారద బిరుదు ఎవరిది?**
1. తాపి ధర్మారావు
2. నార్ల వెంకటేశ్వరరావు
3. శివ వెంక ప్రసాద్
4. శంకరంబాడి సుందరాచారి

**9. 'చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా' అన్న గీతాన్ని రచించినది?**
1. చక్రవర్తుల రాఘవాచారి
2. వేములపల్లి శ్రీకృష్ణ
3. ఏటుకూరి బలరామమూర్తి
4. ఆత్రేయ



ANDHRA STATE INAUGURATE

Nehru's Appeal For Unity

SOLEMN FUNCTION AT KURNOOL

Prakasam Cabi[net] Sworn [In]

SANJIVA RE[DDY] DEPUTY CH[IEF]

Sanjivayya, Koti R[eddy], Tenneti, Rest of [...]

TRIVEDI ASSUMES OFFICE

**10. 1952 విశాలాంధ్ర దినపత్రిక ప్రారంభంలో మొదటి సంపాదకులు ఎవరు?**
1. ఈద్పుగంటి నాగేశ్వరరావు
2. మద్దుకూరి చంద్రశేఖరరావు
3. జయభరత్ రెడ్డి
4. మద్దూరి అన్నపూర్ణయ్య

**11. విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే పుస్తకం రచించినది?**
1. కంభంపాటి సత్యన్నారాయణ
2. మద్దూరి అన్నపూర్ణయ్య
3. పుచ్చలపల్లి సుందరయ్య
4. ఖాసా సుబ్బారావు

**12. ఆంధ్రప్రదేశ్ తొలి గవర్నర్ ఎవరు?**
1. సి.ఎం. త్రివేది
2. వి.డి. దేశ్‌ముఖ్ 3. భండారి
4. నీలం సంజీవరెడ్డి

**13. తెలుగుభాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని వర్ణించినవారు?**
1. విలియం జోన్స్ 2. కాంప్ బెల్
3. సి.పి. బ్రౌన్ 4.విలియం టేలర్

**14. మొదటి ఎస్ఆర్‌సి (ఫజులాలి కమిషన్) తన నివేదికను సమర్పించినది?**
1. 1955 సెప్టెంబరు 30
2. 1955 అక్టోబరు 29
3. 1955 సెప్టెంబరు 19
4. 1953 డిసెంబరు 1

**15. విశాలాంధ్ర ఉద్యమానికి నాయకత్వం వహించిన వారు ఈ క్రింది వారిలో ఎవరు?**
1. సామ్యవాదులు 2. కాంగ్రెస్ వాదులు
3. సిపిఐ కమ్యూనిస్టులు
4. ప్రజాస్వామ్యవాదులు

**16. కొల్లాయి గట్టితేనేమి? మా గాంధీ కోమటై పుట్టితేనేమి? అనే గీత రచయిత ఎవరు?**
1. బసవరాజు అప్పారావు
2. ఆరుద్ర 3. చందు సుబ్బారావు
4. రావి నారాయణ రెడ్డి

**17. కరుణ శ్రీ బిరుదు పొందిన కవి?**
1. తుమ్మల సీతారామమూర్తి
2. జంధ్యాల పాపయ్యశాస్త్రి
3. ఆత్రేయ 4. ఆరుద్ర

**18. ఆత్రేయ అసలు పేరేది?**
1. కిళాంబి వెంకట నరసింహాచారి
2. వేదాంతం రాఘవాచారి
3. తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి
4. ఆదిబొట్ల విశ్వం

**19. ఈ క్రింది వారిలో విశాలాంధ్రను మొదట సూచించిన తెలంగాణా నాయకులు?**
1. జె.వి. నరసింగరావు
2. గులాం రసూల్‌ఖాన్
3. దేవులపల్లి రామానుజారావు
4. చెన్నారెడ్డి

**20. 1937లో రాజమండ్రి నుండి నవశక్తి అనే కమ్యూనిస్టు పత్రిక ప్రారంభమయింది. కాగా రెండో ప్రపంచయుద్ధ కాలంలో నవశక్తి నిషేధించబడినది. అయినప్పటికీ ఈ పత్రిక పేరు మార్పు చేసుకొని రహస్య పత్రికగా కొనసాగింది. కాగా ఆ రహస్య పత్రిక పేరేది?**
1. నవయుగ 2. విశాలాంధ్ర
3. ప్రజాశక్తి 4. స్వతంత్రభారత్

**జవాబులు :**
1)3, 2)2, 3)2, 4)1, 5)1, 6)3, 7)2, 8)1, 9)2, 10)2, 11)3, 12)1, 13)3, 14)1, 15)3, 16)1, 17)2, 18)1, 19)3, 20)4



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# టీజీపీఎస్సీ పరీక్షల సమాచారం

**టీజీపీఎస్సీ కొత్త ఛైర్మన్‌గా బుర్రా వెంకటేశం**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కొత్త ఛైర్మన్‌గా బుర్రా వెంకటేశం బాధ్యతలు స్వీకరించారు. పూర్తి స్థాయిలో అభ్యర్థుల్లో తిరిగి విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేస్తామని, ఇకపై పరీక్షల వాయిదాలు ఉండవని ఆయన పేర్కొన్నారు.

**టీజీపీఎస్సీ గ్రూప్ 2 హాల్‌టికెట్లు విడుదల**

గ్రూప్-2 పరీక్షల హాల్ టికెట్లు వచ్చాయి. గ్రూప్ 2 పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ నుంచి వీటిని డౌన్లోడ్ చేసుకోవాలని కమిషన్ ఓ ప్రకటనలో సూచించింది. హాల్ టికెట్లు డౌన్లోడ్ సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించాలి. లేదా Helpdesk@tspsc.gov.in ఈ-మెయిల్‌కు సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది.

ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహించేందుకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేసింది. అభ్యర్థులు మొదటి పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన పరీక్షలకు ఉపయోగించాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని టీజీపీఎస్సీ కమిషన్ స్పష్టం చేసింది.

మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని ఈ సమయంలోగా అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. ఉదయం నిర్వహించే పరీక్షకు 9.30 గంటలు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 గంటల తరువాత అభ్యర్థులు ఎవరినీ పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.

**గ్రూప్ 1 రద్దుపై పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 563 గ్రూప్ 1 ఖాళీల భర్తీకి ఈ ఏడాది ఫిబ్రవరి 19న జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జూన్ 9న నిర్వహించిన ప్రిలిమ్స్ 'కీ'లో వచ్చిన 14 తప్పులను స్వతంత్ర నిపుణుల బృందం తో ధృవీకరించి ఆ తర్వాతే మెయిన్స్ నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ మరో పిటిషన్ వేశారు. ఈ రెండు పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు వీటిని కొట్టేసింది. హైకోర్టు తీర్పు ప్రకారంగానే గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఉంటుందని, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని



పేర్కొంది. మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించని కేవలం కొద్దిమంది అభ్యర్థుల కోసం ప్రిలిమ్స్‌ను రద్దు చేయడం సాధ్యం కాదని వేల మంది అభ్యర్థులపై ప్రభావం చూపే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేయలేమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

**ముందుగా గ్రూప్ 1 ఫలితాలు విడుదల....**

తొలుత గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేసి, అందులోని పోస్టులన్నీ భర్తీ చేశాక.. గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసి.. ఆ పోస్టులు కూడా పూర్తిగా భర్తీ చేపట్టాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు విడుదల చేయాలని నిర్ణయించింది.

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో రీలింక్విష్‌మెంట్ విధానం అమల్లో లేనందున, మెరిట్ ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు అవకాశాలు కోల్పోకూడదన్న ఉద్దేశంతో బ్యాక్‌లాక్‌లకు చెక్ పెట్టేందుకే ఈ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. దీనిలో భాగంగానే ఉన్నత కేటగిరీ పోస్టుల తరువాత కింది కేటగిరీ పోస్టుల భర్తీ చేపట్టాలని. తద్వారా బ్యాక్‌లాగ్‌ను నివారించవచ్చని కమిషన్ భావిస్తోంది.

దళారులనునమ్మి మోసపోవద్దని, ఎవరైనా దళారులు అభ్యర్థులను సంప్రదిస్తే విజిలెన్స్ సెల్ నంబరు 99667 00339కు సమాచారం ఇవ్వాలని లేదంటే vigilance@ tspsc.gov.in ఈ-మెయిల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్‌నికోలస్ తెలిపారు.




# స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల కాలెండర్ - 2025

**STAFF SELECTION COMMISSION**
**TENTATIVE CALENDAR OF EXAMINATIONS FOR THE YEAR 2025-2026**

| S. No. | Name of Examination | Tier/ Phase | Date of Advt. | Closing date | Date/ Month of Exam |
|---|---|---|---|---|---|
| 1 | JSA/ LDC Grade Limited Departmental Competitive Examination, 2024 (only for DoPT) | Paper-I (CBE)* | 28-Feb-2025 (Friday) | 20-Mar-2025 (Thursday) | Apr-May, 2025 |
| 2 | SSA/ UDC Grade Limited Departmental Competitive Examination, 2024 (only for DoPT) | Paper-I (CBE)* | 06-Mar-2025 (Thursday) | 26-Mar-2025 (Wednesday) | Apr-May, 2025 |
| 3 | ASO Grade Limited Departmental Competitive Examination, 2022-2024 | Paper-I (CBE)* | 20-Mar-2025 (Thursday) | 09-Apr-2025 (Wednesday) | Apr-May, 2025 |
| 4 | Selection Post Examination, Phase-XIII, 2025 | CBE* | 16-Apr-2025 (Wednesday) | 15-May-2025 (Thursday) | Jun-Jul, 2025 |
| 5 | Combined Graduate Level Examination, 2025 | Tier-I (CBE)* | 22-Apr-2025 (Tuesday) | 21-May-2025 (Wednesday) | Jun-Jul, 2025 |
| 6 | Sub-Inspector in Delhi Police and Central Armed Police Forces Examination, 2025 | Paper-I (CBE)* | 16-May-2025 (Friday) | 14-Jun-2025 (Saturday) | Jul-Aug, 2025 |
| 7 | Combined Higher Secondary (10+2) Level Examination, 2025 | Tier-I (CBE)* | 27-May-2025 (Tuesday) | 25-Jun-2025 (Wednesday) | Jul-Aug, 2025 |
| 8 | Multi Tasking (Non- Technical) Staff, and Havaldar (CBIC & CBN) Examination-2025 | CBE* | 26-Jun-2025 (Thursday) | 25-Jul-2025 (Friday) | Sep-Oct, 2025 |
| 9 | Stenographer Grade 'C' & 'D' Examination, 2025 | CBE* | 29-Jul-2025 (Tuesday) | 21-Aug-2025 (Thursday) | Oct-Nov, 2025 |
| 10 | Junior Engineer (Civil, Mechanical, Electrical) Examination, 2025 | Paper-I (CBE)* | 05-Aug-2025 (Tuesday) | 28-Aug-2025 (Thursday) | Oct-Nov, 2025 |
| 11 | Combined Hindi Translators Examination, 2025 | Paper-I (CBE)* | 26-Aug-2025 (Tuesday) | 18-Sep-2025 (Thursday) | Oct-Nov, 2025 |
| 12 | Constable (Executive) Male and Female in Delhi Police Examination, 2025 | CBE* | 02-Sep-2025 (Tuesday) | 01-Oct-2025 (Wednesday) | Nov-Dec, 2025 |
| 13 | Constable (Driver)-Male in Delhi Police Examination, 2025 | CBE* | 19-Sep-2025 (Friday) | 12-Oct-2025 (Sunday) | Nov-Dec, 2025 |
| 14 | Head Constable (Ministerial) in Delhi Police Examination, 2025 | CBE* | 07-Oct-2025 (Tuesday) | 05-Nov-2025 (Wednesday) | Dec, 2025 -Jan, 2026 |
| 15 | Head Constable {Assistant Wireless Operator (AWO)/Tele-Printer Operator (TPO)} in Delhi Police Examination, 2025 | CBE* | 14-Oct-2025 (Tuesday) | 06-Nov-2025 (Thursday) | Dec, 2025 -Jan, 2026 |
| 16 | Grade 'C' Stenographer Limited Departmental Competitive Examination, 2025 | Paper-I (CBE)* | 30-Oct-2025 (Thursday) | 19-Nov-2025 (Wednesday) | Jan-Feb, 2026 |
| 17 | Constables (GD) in Central Armed Police Forces (CAPFs), NIA, SSF and Rifleman (GD) in Assam Rifles Examination, 2026 | CBE* | 11-Nov-2025 (Tuesday) | 15-Dec-2025 (Monday) | Mar-Apr, 2026 |
| 18 | JSA/ LDC Grade Limited Departmental Competitive Examination, 2025 | Paper-I (CBE)* | 16-Dec-2025 (Tuesday) | 05-Jan-2026 (Monday) | Jan-Feb, 2026 |
| 19 | SSA/ UDC Grade Limited Departmental Competitive Examination, 2025 | Paper-I (CBE)* | 23-Dec-2025 (Tuesday) | 12-Jan-2026 (Monday) | Jan-Feb, 2026 |
| 20 | ASO Grade Limited Departmental Competitive Examination, 2025 | Paper-I (CBE)* | 15-Jan-2026 (Thursday) | 04-Feb-2026 (Wednesday) | Mar-Apr, 2026 |

*CBE- Computer Based Examination

**కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గ్రూప్-బి (నాన్ గెజిటెడ్), గ్రూప్-సి విభాగాలలోని ఉద్యోగాలను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ భర్తీ చేస్తుంది. వేల సంఖ్యలో భర్తీ చేసే ఈ ఉద్యోగాలకు పోటీ కూడా చాలా తీవ్రంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం నిర్ణీత తేదీలలో ఖచ్చితంగా పరీక్షలను ముందే ప్రకటించి నిర్వహించడం ఎస్ఎస్సి ప్రత్యేకత. 2025 సంవత్సరం పరీక్షల కాలెండర్‌ను యస్‌యస్‌సి ప్రకటించింది. పదవతరగతి, ఇంటర్, డిగ్రీ... ఇలా వివిధ అర్హతలకు అనుగుణంగా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వివిధ ఉద్యోగాలకు పరీక్షలను నిర్వహిస్తుంది. వాటి వివరాలు తెలుసుకుందాం....**

**కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్ష (CGL)**

యస్‌యస్‌సి నిర్వహించే పరీక్షలలో కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్ష ముఖ్యమైనది. సివిల్స్ తర్వాత అంతటి ప్రాధాన్యం గల ఉద్యోగాలు ఇవి. ప్రతి సంవత్సరం దాదాపు 20వేల ఉద్యోగాలను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారు. ఈ పరీక్ష టైర్-1, టైర్-2 అని 2 భాగాలుగా నిర్వహిస్తారు.

SSC CGL ద్వారా ఈ క్రింది పోస్టులు భర్తీ చేస్తారు.

- అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్
- ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్
- ఇన్‌స్పెక్టర్
- అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్
- సబ్ ఇన్‌స్పెక్టర్
- ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్



- రిసెర్చ్ అసిస్టెంట్
- జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్
- సబ్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్
- ఆడిటర్
- కౌంటెంట్
- అకౌంటెంట్/ జూనియర్ అకౌంటెంట్
- పోస్టల్ అసిస్టెంట్/ సార్టింగ్ అసిస్టెంట్
- సీనియర్ సెక్రెటేరియంట్ అసిస్టెంట్/ అప్పర్ డివిజన్ క్లర్క్
- సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్
- టాక్స్ అసిస్టెంట్

- జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ అవేర్నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ కాంప్రిహెన్షపై మల్టిపుల్ ఛాయిస్ ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు ఉంటాయి.
- సీడిఎల్ నోటిఫికేషన్ 2025 ఏప్రిల్ 22న వెలువడుతుంది. 2025 జూన్, జులై నెలలలో పరీక్ష నిర్వహిస్తారు.

**కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ పరీక్ష (CHSL)**

ఇంటర్మీడియెట్‌తోనే కేంద్ర కొలువు సొంతం చేసుకునే అవకాశం యస్‌యస్‌సి నిర్వహించే కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ పరీక్ష (సిహెచ్‌యస్‌ఎల్) ద్వారా కలుగుతుంది. గ్రూప్-సి కేడర్‌లోని ఎల్‌డిసి, జూనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారు. ఈ పరిక్ష రెండుదశల్లో నిర్వహిస్తారు.

- CHSL నోటిఫికేషన్ 2025 మే 27న వెలువడుతుంది. 2025 జులై, ఆగస్టు నెలలలో పరీక్ష నిర్వహిస్తారు.

**సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు....**

కేంద్ర సాయుధ బలగాల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ భర్తీ చేస్తుంది. డిగ్రీ ఉత్తీర్ణులయి, నిర్దేశిక శారీరక ప్రమాణాలు గల అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులు. రాత పరీక్ష (పేపర్-1) దేహదారుఢ్య పరీక్ష, రాతపరీక్ష (పేపర్-2) నిర్వహిస్తారు. ఈ మూడు దశలలో విజయం సాధించిన వారికి మెడికల్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు.

- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు నోటిఫికేషన్ 2025 మే 16న వెలువడుతుంది. 2025 జులై, ఆగస్టు నెలలలో పరీక్ష నిర్వహిస్తారు.

**జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాలు....**

బి.టెక్., డిప్లొమా అభ్యర్థులకు జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాల భర్తీకై యస్‌యస్‌సి ప్రతి సంవత్సరం పరీక్ష నిర్వహిస్తుంది. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచిలలో డిగ్రీ, డిప్లొమా ఉత్తీర్ణులు ఈ ఉద్యోగాలకు అర్హులు. పేపర్-1,2 రాత పరీక్షలో అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు.

- జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ 2025 ఆగస్టు 5న వెలువడుతుంది. 2025 అక్టోబరు,నవంబరు నెలలలో పరీక్ష నిర్వహిస్తారు.

**మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పరీక్ష....**

పదవ తరగతి అభ్యర్థులకు కూడా యస్‌యస్‌సి ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది. మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పరీక్ష ద్వారా ప్రతి సంవత్సరం సుమారు 20వేల ఉద్యోగాలు భర్తీ చేస్తారు. రాతపరీక్ష, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ ద్వారా వీరిని ఎంపిక చేస్తారు. ఈ పరీక్షలను హిందీ, ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ రాయవచ్చు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. వివరాలకు యస్‌యస్‌సి వెబ్‌సైట్ https://ssc.gov.in చూడండి.

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. Choose the sentence that denotes future.**
1. I am going to write exams.
2. She is going to college.
3. We are learning English to get a job.
4. He is doing homework.

Ans. : 1
Explanation : "Be + Going + to + base form" – indicates future time.

**2. Choose the sentence that does not indicate a complete action.**
1. She drank coffee a few minutes ago.
2. He passed SSC in 2010
3. It's time they left for Hyderabad.
4. It rained heavily yesterday.

Ans. : 3
Explanation : "It's time + V2" is used to say that something is not happening. But to express that something should be done, add that is already a little late.


**3. Choose the sentence that shows "resultative past".**
1. They had played games
2. It has rained heavily.
3. We bought a car last month.
4. She drew some pictures.

Ans. : 2
Explanation : The present perfect is also used to refer to past actions whose results are seen in the present. Hence, it is also called the evidential use of the present perfect.
Resultative past = Present Perfect Tense.

**4. She ............................................. (write) exams this week.**
1. is writing 2. had writing
3. wrote 4. has written

Ans. : 4
Explanation : in the given sentence, "this week" indicates an unfinished time expression. Unfinished time expressions denote the present perfect tense. i.e., (has/have + v3)

**5. Choose the Tense that doesn't denote future time.**
1. Simple Present Tense.




2. Present Continuous Tense.
3. Simple Future Tense.
4. Present Perfect Continuous Tense.

Ans. : 4
Explanation : "Simple Present Tense", "Present Continuous Tense", "Simple Future Tense" denote the future. But the present perfect continuous tense doesn't indicate the future time.

**6. After I ........................................ (drink) coffee, I played games.**
1. drank 2. am drinking
3. had drunk 4. drink

Ans. : 3
Explanation : When two actions are clearly separated by time, the first action must be in "past perfect tense" i.e., "had +V3"

**7. He will call you before he ......................... (leave) Chennai.**
1. leaves 2. left
3. has left 4. will leave.

answer : 1
Explanation : When the main clause's verb is in simple future tense, use simple present tense in subordinate clause.

**8. My brother .................................. (be) ill since last week.**
1. was 2. had been
3. has been being 4. has been

Ans . : 4
Explanation : We generally use the present perfect tense with the key word since/for. But the verb 'be' is not used in continuous tense. instead of the continuous tense, we have to use "past participle " i.e. 'been'.

**9. Krithi ...................... (sleep) at 4 O' Clock yesterday.**
1. is sleeping 2. slept
3. was sleeping 4. had slept

Ans. : 3
Explanation : past continuous tense is used with a specific point of time in the past.

**10. My mother ................................ (reach) Delhi by 9 p.m.**
1. will reach 2. will reaches
3. will be reached 4. will have reached.

Ans. : 4
Explanation : The future perfect tense denotes imaginary completion of an action by a certain future time.



**Karthik Nitturu**
English Faculty
Anantapur

# ఎకానమి

APPSC, TGPSC
గ్రూప్-1, 2, JL, DL

**1. 1990-92 సంవత్సరాల మధ్య వార్షిక ప్రణాళికలు అమలు చేయడానికి ప్రధాన కారణం**
ఎ. ఆర్థిక సంక్షోభం బి. రాజకీయ అస్థిరత
సి. విదేశీ చెల్లింపుల సంక్షోభం డి. పైవన్నీ
**జవాబు : డి**

**2. 8వ మరియు 9వ పంచవర్ష ప్రణాళిక రెండింటిలో పరిష్కరించబడిన ముఖ్యమైన సమస్యను గుర్తించుము**
ఎ.అధిక మొత్తంలో ఉపాధి అవకాశాలను కల్పించడం
బి.పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం
సి.వస్తు సేవలకు స్థిరమైన ధరలు కల్పించడం
డి.జనాభా పెరుగుదలను నియంత్రించడం
**జవాబు : డి**

**3. ఎనిమిదవ ప్రణాళిక ప్రధాన లక్ష్యం**
ఎ. సామాజిక న్యాయం, సత్వర వృద్ధి
బి.పేదరిక నిర్మూలన మరియు నిరుద్యోగం తొలగింపు
సి. శీఘ్ర పారిశ్రామికీకరణ డి. వ్యవసాయ వృద్ధి
**జవాబు : బి**

**4. 8వ ప్రణాళిక గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఏ విధమైన ప్రభావం చూపినది?**
ఎ. మిగులు ఉత్పత్తుల ఎగుమతి బి. ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి
సి. గ్రామీణ ప్రజల తలసరి ఆదాయాలు పెరగడం
డి. వ్యవసాయ ఆధునికీకరణ అమలు
**జవాబు : ఎ**

**5. 8వ ప్రణాళికలో పరిష్కరించబడని సమస్యను కిందివానిలో గుర్తించుము.**
ఎ. ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి లేకపోవడం బి. నిరక్షరాస్యత
సి. నిరుద్యోగ సమస్యను నివారించలేకపోవడం
డి. విదేశీ వ్యాపారాలు లేకపోవడం
**జవాబు : డి**

**6. ఈ క్రింది వాటిలో 8వ ప్రణాళిక లక్ష్యం కాని అంశాన్ని గుర్తించండి.**
ఎ. పరిశ్రమల ఆధునికీకరణ
బి. మానవ వనరుల అభివృద్ధి
సి. విద్య, ఆరోగ్య సంరక్షణ
డి. చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి
**జవాబు : డి**

**7. మహిళా సమృద్ధి యోజన, మధ్యాహ్న భోజన పథకం, గంగా కళ్యాణ్ యోజన పథకం ఏ ప్రణాళికలో ప్రవేశపెట్టబడినాయి?**
ఎ. 6వ ప్రణాళిక బి. 7వ ప్రణాళిక
సి. 8వ ప్రణాళిక డి. 11వ ప్రణాళిక
**జవాబు : సి.**

**8. మధ్యాహ్న భోజన పథకం, ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన వంటి కార్యక్రమాలను ఏ ప్రణాళికలో ప్రారంభించారు?**
ఎ. 10వ ప్రణాళిక బి. 12వ ప్రణాళిక
సి. 5వ ప్రణాళిక డి. 8వ ప్రణాళిక
**జవాబు : డి**

**9. 8వ ప్రణాళిక యొక్క లక్ష్య వృద్ధి రేటు, నమోదైన వృద్ధి రేటును గుర్తించుము**
ఎ. 7.7%, 6.6% బి. 5.6%, 6.8%
సి. 5.4%, 6.3% డి. 7%, 9.1%
**జవాబు : బి**

**10. 8వ ప్రణాళిక వ్యయం కింది వానిలో**
ఎ. 7,98,100 కోట్లు బి. 7,97,110 కోట్లు
సి. 7,96,100 కోట్లు డి. 7,95,100 కోట్లు
**జవాబు : ఎ**

**11. ప్రభుత్వ వ్యయం కంటే ప్రయివేటు వ్యయం అధికంగా ఉన్న ప్రణాళిక ఈ కింది వానిలో**
ఎ. 6వ ప్రణాళిక బి. 8వ ప్రణాళిక
సి. 10వ ప్రణాళిక డి. 12వ ప్రణాళిక
**జవాబు : బి**

**12. 8వ ప్రణాళికా కాలంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు కింది వానిలో**
ఎ. ప్రణబ్ ముఖర్జీ బి. మధు దండావతే
సి. కె.సి. పంత్
డి. మాంటెంక్ సింగ్ అహ్లూ వాలియా
**జవాబు : ఎ**

**13. 9వ ప్రణాళిక యొక్క లక్ష్య వృద్ధి రేటు, సాధించిన వృద్ధిరేటును గుర్తించుము**
ఎ. 6.5% & 5.4% బి. 6.5% & 5.5%
సి. 6.5% & 5.6% డి. 6.5% & 5.1%
**జవాబు : ఎ**

**14. సాంఘికన్యాయం, సమానత్వంతో కూడిన ఆర్థికవృద్ధి ఏ ప్రణాళిక లక్ష్యం?**
ఎ. 10వ ప్రణాళిక బి. 11వ ప్రణాళిక
సి. 12వ ప్రణాళిక డి. 9వ ప్రణాళిక
**జవాబు : డి**

**15. 9వ పంచవర్ష ప్రణాళిక అమలు సమయంలో భారత ప్రధాని ఎవరు?**
ఎ. అటల్ బిహారీ వాజ్‌పేయి బి. చరణ్ సింగ్
సి. మన్మోహన్ సింగ్ డి. చంద్రశేఖర్
**జవాబు : ఎ**

**16. రైతులకు ఋణ సౌకర్యం కల్పించడం కోసం ఏర్పాటైన కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) సిస్టమ్ ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**
ఎ. 1995 సం. బి. 1999 సం.
సి. 1998 సం. డి. 1999-2000 సం.
**జవాబు : సి**

**17. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకోసం ఏర్పాటైన సర్వశిక్షా అభియాన్ ఏ ప్రణాళికలో అమలు చేసారు?**
ఎ. 8వ ప్రణాళిక బి. 9వ ప్రణాళిక
సి. వార్షిక ప్రణాళిక కాలంలో
డి. 12వ ప్రణాళిక
**జవాబు : బి**



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# AP TET Paper IIA

## Prevoius Paper (Held on 17/10/2024)

(గత సంచిక తరువాయి.....)

**91.** x-4y=5 **అనే సమీకరణానికి**

1. సాధన లేదు.
2. ఒకే సాధన కలదు.
3. రెండు సాధనలు కలవు.
4. అనంతమైన సాధనలు ఉన్నాయి.

**92. (-2, -4) మరియు (3,-2) బిందువుల మధ్య దూరం (యూనిట్లలో)**

1. రూట్ 23 2. రూట్ 29
3. 7 4. 9

**93. క్రింది పౌనఃపున్య విభాజన పట్టికలో మధ్యగత తరగతి**

| మార్కులు | విద్యార్థుల సంఖ్య |
|---|---|
| 0-10 | 12 |
| 10-20 | 18 |
| 20-30 | 20 |
| 30-40 | 6 |
| 40-50 | 3 |

1. 20-30 2. 30-40
3. 0-10 4. 10-20

**94. భూమి వ్యాసం 12756000మీ. అను వాక్యంలో కనబడే సంఖ్య ప్రామాణిక రూపం**

1. $1.2756\times10^{7}$మీ
2. $12.756\times10^{6}$మీ
3. $1.2756\times10^{6}$మీ
4. $12.756\times10^{7}$మీ

**95. త్రిభుజము** ABC **లో ఒక మధ్యగత రేఖ** AM **అయితే క్రింది వానిలో అసత్య ప్రవచనాన్ని గుర్తించండి.**

1. AB+BC+CA>AM
2. AB+BC+CA>2AM
3. AB+BC+CA<2AM
4. AB+BC>CA

**96. ప్రకటన : 10 సెం.మీ. భూ వ్యాసార్థం, 9 6/11 సెం.మీ. ఎత్తు కల్గిన శంఖువు ఆకార పాత్ర 1 లీటరు నీటిని ఇముడ్చుకోగలదు.**

కారణం : శంఖువు ఆకార పాత్రల ఘనపరిమాణాన్ని $V= 1/3$ ..... $r^2h$ సూత్రాన్ని ఉపయోగించి కనుగొంటాము.

1. ప్రకటన మరియు కారణం రెండూ సత్యం మరియు కారణం ప్రకటన యొక్క సరైన వివరణ
2. ప్రకటన అసత్యం కాని కారణం సత్యం.
3. ప్రకటన సత్యం కాని కారణం అసత్యం.
4. ప్రకటన మరియు కారణం రెండూ అసత్యం.

**97.** 2a+3b, b-a, 4a-2b **భుజాలుగా కలిగిన త్రిభుజ చుట్టుకొలత**

1. 5a+2b 2. 5a-2b
3. 3a-4b 4. 4a-3b

**98. ఒక త్రిభుజం యొక్క భుజాల కొలతలు 9 సెం.మీ., 12 సెం.మీ., మరియు 15 సెం.మీ. అయితే త్రిభుజ వైశాల్యం (చదరపు సెం.మీ.లలో)**

1. 48 2. 50
3. 54 4. 60

**99. భావజ్ఞ తన దీర్ఘ చతురస్రాకార పొలమును ఇనుప తీగతో మూడుసార్లు చుట్టదలచింది. ఆ పొలము యొక్క కొలతలు 7 2/3× 5 3/7 మీ.గా ఉన్నవి. అయిన ఆమె కొనవలసిన ఇనుప తీగ పొడవు (మీ.లలో)**

1. 13 2/21 2. 26 4/21
3. 78 4/7 4. 39 2/7

**100. 52 పేక ముక్కల కట్టనుండి ఒక పేకముక్కను తీసిన అది ముఖకార్డు రాకపోవటానికి గల సంభావ్యత**

1. 3/13 2. 4/13




3. 6/13 4. 10/13

**101.ఎ) ఒక ప్రయోగంలో ఒక ఘటన ఎప్పుడూ సాధ్యపడకపోతే దానిని ఖచ్చిత ఘటన అంటారు.**
**బి) ఒక ప్రయోగంలో అన్ని ఘటనల సమ్మేళనము ప్రతి రూప ఆవరణ అయిన వాటిని పూర్ణ ఘటనలు అంటారు.**

1. ఎ సత్యం, బి సత్యం
2. ఎ అసత్యం, బి అసత్యం
3. ఎ సత్యం, బి అసత్యం
4. ఎ అసత్యం, బి సత్యం

**102.114. 109, 104...... అంకశ్రేఢిలో ఎన్నవ పదం మొదటి ఋణాత్మక పదం**

1. 23వ 2. 24వ
3. 26వ 4. 25వ

**103.సింధూలోయ నాగరికత ప్రజలు (క్రీ.పూ. 3000 కాలంలో) నిర్మాణాలలో వాడిన ఇటుకల పొడవు:వెడల్పు:మందముల నిష్పత్తి**

1. 3:2:1 2. 4:3:1
3. 4:2:1 4. 4:3:2

**104.** Bζ A అయితే (a) AUB=A, (b) B-A=.ϕ (c) Aη B=B

1. 'ఎ' మాత్రమే సత్యం
2. 'ఎ' మరియు 'బి' లు మాత్రమే సత్యం
3. 'బి' మరియు 'సి' మాత్రమే సత్యం
4. ఎ,బి మరియు సిలు సత్యం

**105.(9,4), (7,3), (6,1) మరియు(P,2) లు సమాంతర చతుర్భుజ శీర్షాలు. అయితే P విలువ**

1. 3 2. 5
3. 8 4. 9

**106.ఒక స్థంభం అడుగు భాగం నుండి 9 మీ. దూరం లో గల ఒక బిందువు నుండి ఒక బాలుడు స్థంభం పైకొన 30 డిగ్రీల ఊర్ధ్వకోణం చేస్తున్నట్లుగా గమనించాడు. ఆ స్థంభం ఎత్తు (మీటర్లలో)**

1. 4.5 2. 3రూట్3
3. 9రూట్3 4. 9/2 రూట్3

**107.ఒక వర్తకుడు రూ. 5000 పై వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) 6%కు బదులుగా 12% విధించెను. అతను అదనంగా చెల్లించిన మొత్తం**

1. రూ.300 2. రూ. 350
3. రూ.400 4. రూ.600

**108.** $\log_{0.001}0.0001 =$

1. 0.1 2. 1
3. 10 4. 4/3

**109.ఒక వృత్తాకార తోట చుట్టూ వృత్తాకార (కంకణాకార) బాట ఉన్నది. ఆ బాట యొక్క బయటి వృత్త వ్యాసార్థం 10మీ. మరియు లోపలి వృత్త వ్యాసార్థం 9మీ. అయిన ఆ బాట వైశాల్యం చ.మీ.లలో**

1. 59 5/7 2. 41.8
3. 60 4. 41 6/7

**110.ఒక కోణం దాని పరావర్తన కోణంలో 5/19 వ భాగం అయిన దాని పూరక కోణం**

1. 15డిగ్రీలు 2. 30డిగ్రీలు
3. 45డిగ్రీలు 4. 60 డిగ్రీలు

**111.ప్రవచనం -1: 22457 సంఖ్యకు 5 కలుపగా అది 11చే నిశ్శేషంగా భాగించబడును.**
**ప్రవచనం-2 : ఒక సంఖ్య 11చే భాగించవలెనన్న అందలి అంకెల మొత్తం 11 చే భాగించబడాలి.**

1. ప్రవచనం-1 సత్యం, ప్రవచనం 2 సత్యం
2. ప్రవచనం-1 అసత్యం, ప్రవచనం-2 అసత్యం.
3. ప్రవచనం-1 సత్యం, ప్రవచనం-2 అసత్యం.
4. ప్రవచనం-1 అసత్యం, ప్రవచనం-2 సత్యం

**112.** $2 \tan 60^0/(1+\tan^2 30^0)$ **విలువ**

1. $\sin 60^0$ 2. $\cos 60^0$
3. $3 \sin 60^0$ 4. $3 \cos 60^0$

**113.ఒక తరగతి గది విద్యార్థి నాయకుడిని ఎన్నుకొనే క్రమంలో ఈ క్రింది కేంద్రీయ స్థాన కొలత స్వీకరించబడుతుంది.**

1. మధ్యగతము 2. బాహుళకం
3. సగటు 4. వ్యాప్తి

**114.ఒక కారు 40 కి.మీ./గంట వేగంతో ప్రయాణించిన గమ్యాన్ని చేరటానికి 2 గంటల 30 నిమిషాలు సమయం పడుతుంది. ఇదే దూరాన్ని 60కి.మీ. /గంట వేగంతో ప్రయాణిస్తే పట్టు కాలం?**

1. 1 గంట 20 ని॥లు
2. 1 గంట 30 ని॥లు
3. 1 గంట 40 ని॥లు
4. 1 గంట 50 ని॥లు

**115. సరియైన వాక్యాన్ని గుర్తించండి.**

1. అభివాహినాడి మెదడు నుండి సమాచారాన్ని శరీర భాగాలకు చేరవేస్తుంది.
2. సహసంబంధ నాడిని చాలకనాడి అంటారు.
3. ప్రతీకార చర్యలను మెదడు నియంత్రిస్తుంది.
4. అపవాహినాడి మెదడు నుండి సమాచారాన్ని శరీరభాగాలకు చేరవేస్తుంది.

**116. విద్యార్థుల స్వభావం, వారి విభజనలను తెలుసుకోవటానికి ఉపయోగపడనిది**

1. మధ్యగతం 2. వ్యాప్తి
3. ప్రామాణిక విచలనం
4. మాధ్యమిక విచలనం

**117. 'సర్ ఐజాక్ న్యూటన్' రచించని గ్రంథం**

1. న్యూథియరీ అబౌట్ లైట్ & కలర్స్
2. యూనివర్సల్ అర్థమాటిక్
3. ది మ్యాథమెటికల్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ నాచురల్ ఫిలాసఫి
4. ది యూనిట్ ఆఫ్ నాలెడ్జ్

**118. ఒక విద్యార్థి కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో దూరదర్శన్‌లో తన తరగతికి చెందిన పాఠాలు చూసాడు. అతనిలో జరిగే అభ్యసన శాతం**

1. 90% 2. 80%
3. 50% 4. 30%

**119. రాజు తరచుగా పత్రికలలోని శాస్త్రీయ అంశాలను చదువుతున్నాడు. అతను ప్రదర్శిస్తున్న జీవశాస్త్ర బోధనా విలువ**

1. బౌద్ధిక విలువ
2. ఉపయోగాత్మక విలువ
3. క్రమశిక్షణ విలువ
4. విరామ సమయ సద్వినియోగ విలువ

**120. 'డయోరమాలు' ఈ విధమైన బోధనా ఉపకరణాలు**

1. ద్విమితీయ బోధనా ఉపకరణాలు
2. త్రిమితీయ ఉపకరణాలు
3. బహుళమాధ్యమ ఉపకరణాలు
4. కృత్యాధారిత ఉపకరణాలు

**121. 'విద్యా లక్ష్యాల సాధనకు పాఠశాల ఉపయోగించే మొత్తం అనుభవాలను పాఠ్య ప్రణాళిక అంటారు' అని నిర్వచించినది**

1. మన్రో 2. అల్బర్ట్-అల్బర్ట్
3. శామ్యూల్ 4. కన్నింగ్ హెమ్

**జవాబులు :**

91)4, 92)2, 93)4, 94)1, 95)3, 96)1, 97)1, 98)3, 99)3, 100)4, 101)4, 102)2, 103)3, 104)4, 105)3, 106)2, 107)1, 108)4, 109)1, 110)1, 111)3, 112)3, 113)2, 114)3, 115)4, 116)1, 117)4, 118)3, 119)4, 120)2, 121)1

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP JUNE

(గత సంచిక తరువాయి.....)

**106.**'అండర్-17 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ 2024'లో భారత్ ఎన్ని పతకాలు సాధించింది?
1. 11 2. 12
3. 13 4. 14

**107.**ఇటీవల, 64వ అంతర్జాతీయ షుగర్ ఆర్గనైజేషన్ కౌన్సిల్ సమావేశం ఎక్కడ నిర్వహించబడింది?
1. బీజింగ్, చైనా
2. పారిస్, ఫ్రాన్స్
3. న్యూఢిల్లీ, భారతదేశం
4. లండన్, UK

**108.**జాతీయ స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2024ను ఇటీవల ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?
1. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
2. ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
3. మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ
4. వ్యవసాయ మంత్రిత్వ శాఖ

**109.**ఇటీవల NEP కింద రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఒక ప్రైమ్ మినిస్టర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1. ఉత్తర ప్రదేశ్
2. హర్యానా 3. బీహార్
4. మధ్యప్రదేశ్

**110.**ఖలుబర్ వార్ మెమోరియల్ మ్యూజియం, ఇటీవల వార్తల్లో కనిపించింది, భారతదేశంలోని ఏ ప్రాంతంలో ఉంది?
1. బెంగళూరు 2. లడఖ్
3. చండీగఢ్ 4. న్యూఢిల్లీ

**111.** ఇటీవల, ఏ మంత్రిత్వ శాఖ స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0 కింద "సఫాయి అప్నావో, బిమారీ భగావో" కార్యక్రమాన్ని ప్రారంభించింది?
1. గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
2. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
3. ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
4. వ్యవసాయ మంత్రిత్వ శాఖ

**112** .ఇటీవల, 'భారత్ సెంటర్ ఆఫ్ ఒలింపిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్' ఎక్కడ ప్రారంభించబడింది?
1. జైపూర్ 2. గాంధీనగర్
3. పాట్నా 4. లక్నో

**113** .ఇటీవల, ఉల్లాస్-నవ్ భారత్ సాక్షరతా కార్యక్రమ్ కింద పూర్తి క్రియాత్మక అక్షరాస్యతను సాధించిన మొదటి పరిపాలనా విభాగంగా ఏ UT మారింది?
1. చండీగఢ్ 2. పుదుచ్చేరి
3. లక్షద్వీప్ 4. లడఖ్



**114.**ఇటీవల వార్తల్లో కనిపించే ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్‌కి కారణమైన ఏజెంట్ ఏది?
1. బాక్టీరియా 2. ఫంగస్
3. వైరస్ 4. ప్రోటోజోవా

**115.**ఇటీవల వార్తల్లో కనిపించే సైపాన్ ద్వీపం ఏ సముద్రంలో ఉంది?
1. హిందూ మహాసముద్రం
2. అట్లాంటిక్ మహాసముద్రం
3. దక్షిణ మహాసముద్రం
4. పసిఫిక్ మహాసముద్రం

**116.** ఇటీవల వార్తల్లో కనిపించే బన్నెరఘట్ట బయోలాజికల్ పార్క్ ఏ రాష్ట్రంలో ఉంది?
1. కర్ణాటక 2. మధ్యప్రదేశ్
3. ఒడిషా 4. కేరళ

**117.**ఇటీవల, మొదటి 'ఇంటర్నేషనల్ డైరీ ఫెడరేషన్ ఆసియా-పసిఫిక్ సమ్మిట్' ఎక్కడ జరిగింది?
1. వారణాసి, ఉత్తర ప్రదేశ్
2. ఇండోర్, మధ్యప్రదేశ్
3. కొచ్చి, కేరళ
4. కోల్‌కతా, పశ్చిమ బెంగాల్

**118.**ప్రతి సంవత్సరం ఏ రోజును సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (MSME) దినంగా పాటిస్తారు?
1. 26 జూన్ 2. 27 జూన్
3. 28 జూన్ 4. 29 జూన్

**119.**ఇటీవల, భారతదేశంలోని మొట్టమొదటి 'చాడ్విక్ హౌస్: నావిగేటింగ్ ఆడిట్ హెరిటేజ్' మ్యూజియం ఏ ప్రదేశంలో ప్రారంభించబడింది?
1. జైపూర్ 2. సిమ్లా
3. లడఖ్ 4. చండీగఢ్

**120.**ఇటీవల, ఏ దేశం అంతర్జాతీయ సౌర కూటమిలో చేరిన 100వ పూర్తి సభ్యదేశంగా మారింది?
1. పరాగ్వే 2. చైనా
3. దక్షిణాఫ్రికా 4. బ్రెజిల్

**121.** ఇటీవల, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏ జిల్లాలో బయో ప్లాస్టిక్ పార్కును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
1. మధుర
2. ఆగ్రా
3. లఖింపూర్ ఖేరీ
4. సహరన్‌పూర్

**122.**'మైగ్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ బ్రీఫ్' నివేదికను ఇటీవల ఏ సంస్థ విడుదల చేసింది?
1. ప్రపంచ బ్యాంకు
2. IMF 3. UNDP
4. UNEP

**123.**'PEN Pinter Prize 2024' ఎవరికి లభించింది?
1. విక్రమ్ సేథ్
2. నీలం సక్సేనా
3. విక్రమ్ సింగ్
4. అరుంధతీ రాయ్

**124.**ఇటీవల, 2030లో ప్రారంభించి పశువుల ఉద్గారాలపై ప్రపంచంలోనే మొట్టమొదటి కార్బన్ పన్నును అమలు చేయనున్నట్లు ఏ దేశం ప్రకటించింది?
1. భారతదేశం 2. డెన్మార్క్
3. ఆస్ట్రేలియా 4. న్యూజిలాండ్

**125.** ఇటీవల వార్తల్లో చూసిన పల్లికరణై మార్ష్‌ల్యాండ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1. ఆంధ్రప్రదేశ్ 2. కర్ణాటక
3. కేరళ 4. తమిళనాడు

**జవాబులు :**

| | | | |
|---|---|---|---|
| 106) 1 | 107) 3 | 108) 2 | 109) 4 |
| 110) 2 | 111) 1 | 112) 2 | 113) 4 |
| 114) 3 | 115) 4 | 116) 1 | 117) 3 |
| 118) 2 | 119) 2 | 120) 1 | 121) 3 |
| 122) 1 | 123) 4 | | |
| 124) 2 | 125) 4 | | |

**Dr. P. Harish,**
Director
**Perfect Academy,**
**Hyderabad.**



# LIC గోల్డెన్‌జూబ్లీ స్కాలర్‌షిప్ స్కీం- 2024

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభ గల విద్యార్థుల్ని ప్రోత్సహించేందుకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోల్డెన్‌జూబ్లీ స్కాలర్‌షిప్ స్కీం-2024పేరిట సరికొత్త స్కాలర్‌షిప్ పథకం తీసుకొచ్చింది. ఈ పథకం కింద ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందిస్తుంది. 10వ తరగతి పూర్తి చేసుకొని, ఇంటర్మీడియెట్ లేదా 10+2 లేదా ఇతర ఏదైనా విభాగంలో డిప్లొమా కోర్స్ పూర్తి చేయాలనుకున్న వారు ఈ స్పెషల్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఎల్‌ఐసీ అధికారిక వెబ్‌సైట్ www.licindia.in ద్వారా ఆన్‌లైన్‌లోనే స్కీం కోసం దరఖాస్తు చేసుకోవాలి.

**అర్హతలు....**

- 2021-22, 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో పదవ తరగతి లేదా ఇంటర్మీడియెట్ లేదా డిప్లొమా లేదా తత్సమాన విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ స్కాలర్ షిప్ పొందేందుకు అర్హులు. వీరు గుర్తింపు పొందిన ఏదైనా విద్యా సంస్థ నుంచి కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి.
- కుటుంబ వార్షిక ఆదాయం 2,50,000 రూపాయల లోపు ఉండాలి.
- మెడిసిన్, గ్రాడ్యుయేషన్, ఇంజినీరింగ్, ఏదైనా విభాగంలో డిప్లొమా చేయాలనుకునే వారికి, గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో వొకేషన్ కోర్సులు చేయాలనుకునే వారికి, ఐటీఐ చదవాలనుకునే వారికి ఈ స్కాలర్‌షిప్స్ అందిస్తారు.
- క్లాస్ XI & XII/ 10+2 విధానంలో ఇంటర్మీడియట్ చదువుతున్న వారు.
- X తర్వాత రెండేళ్లపాటు ఏదైనా ట్రేడ్ లో డిప్లొమా కోర్సు చదువుతున్న వారు.
- స్పెషల్ గర్ల్ చైల్డ్ స్కాలర్‌షిప్ పథకం కింద దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థినులకు రెండు సంవత్సరాల పాటు స్కాలర్ షిప్స్ అందిస్తారు.

**దరఖాస్తు ప్రక్రియ**

- ఎల్‌ఐసీ అధికారిక వెబ్‌సైట్ www.licindia.in ద్వారా ఆన్‌లైన్‌లోనే ఈ స్కీం కోసం దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ప్రక్రియ డిసెంబర్ 8 నుంచి ప్రారంభమయింది.

**చివరి తేదీ డిసెంబర్ 22**

- ఈ స్కాలర్‌షిప్ స్కీమ్ కోసం డిసెంబర్ 8వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ డిసెంబర్ 22, 2024.
- ఎల్‌ఐసీ అధికారిక వెబ్ సైట్ www.licindia.in లో హోమ్ పేజీలోని లింక్ ద్వారా ఆన్‌లైన్ లో మాత్రమే దరఖాస్తులను సమర్పించాలి.




**స్కాలర్‌షిప్‌కు ఎంపిక విధానం..**

- విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పంపాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించిన తర్వాత, అభ్యర్థి ఇమెయిల్ ఐడీకు ఒక రసీదుని పంపుతారు.
- రసీదు మెయిల్‌లో పేర్కొనబడిన ఎల్‌ఐసీ డివిజనల్ కార్యాలయం ద్వారా తదుపరి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయబడతాయి. అందువల్ల అభ్యర్థి తన సరైన ఇమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్‌ను దరఖాస్తుల్లో అందించాలి.

**బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ....**


- విద్యార్థుల దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన విద్యార్థులను గుర్తించి, ఎంపిక చేస్తారు. అర్హులకు సమాచారమిస్తారు. వారి బ్యాంక్ ఖాతాలో వారి స్కాలర్ షిప్ మొత్తాన్ని జమ చేస్తారు.
- అందువల్ల అభ్యర్థి తన బ్యాంక్ ఖాతా వివరాలు అంటే బ్యాంక్ పేరు, అకౌంట్ నంబర్, బ్రాంచ్ పేరు, ఐఎఫ్ఎస్సీ, క్యాన్సిల్డ్ చెక్ లీఫ్ మొదలైనవి సక్రమంగా పేర్కొనాలి.
- ఈ స్కీమ్ కు సంబంధించిన మరిన్ని వివరాలకు lic అధికారిక వెబ్ సైట్ www.licindia.in చూడండి.

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING Missing Number


(Continued from last week...)

10. Find out the missing number :





Sol.
Column (1) = 3+9+8=$20^2$=400
Column(2) = 4+7+5=$16^2$=256
Column (3) = 7+4+2=$13^2$=169
Now Missing number is 169.

11. Find the missing number ?





Ans :
Column (1) =9x1=9
Column (2) = 3x4=12
Column (3) = 12x3=36
Now missing number is 36

12. Find the missing Number ?





Ans. :
(7-2) + (8-1)=5+7=12
(3-1) + (2-2)=2+0=2
(9-8) + (1-0)=1+1=2
Now missing number is 2

13. Find the missing number ?




Ans :
Row (1) = 4x5=20
Row (2) = 5x6 = 30
Row (3) = 2x4 = 8
Now missing number is 8.


14. Find the missing number?




a. 30 b. 35
c. 40 d. 45


Sol.
Picture (1)
3+2+7+1=13x2=26
Picture (2)
1+2+6+7=16x2=32
Picture (3)
3+9+2+6=20x2=40
Now answer is 40.

15. Find the missing number ?
a. 48 b. 52
c.55 d. 58




Ans.
81+36=117 ($9^2$+$6^2$)
64+4=68 ($8^2$+$2^2$)
49+9=58 ($7^2$+$3^2$)
Now missing number is 58.


16. Finding the missing number ?




a. 25 b. 35
c. 40 d. 30

Ans. :
18x2=36
18x5=90
13x2=26
13x5=65
15x2=30
15x5=75
Now missing number is 30

17. Find the missing number ?




Ans. :
Row (1) we observe first letter and last letter.
15=1+5=6
33=3+3=6
Now middle number is 6
similarly
Row (3)
First number is 34
34=3+4=7
Last Number is 25
25=2+5=7
Similarly Row (2)
First Number is 23
23=2+3=5
Last Number is 14
14=1+4=5
Now missing number is 5.

18. Find the missing Number ?
1, 5, 29, ..........?
a. 196 b. 259
c. 256 d. 324

Ans :
1=$1^1$+0=1
5=$2^2$+1=4+1=5
29=$3^3$+2=3x3x3+2=27+2=29
Similarly $4^3$+3=
4x4x4x4+3=259

Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli



# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



## తెలంగాణా భూస్వరూపాలు

**1. హ్యూమస్ అనగా**
1. త్రిభుజాకారంలో ఉండుట.
2. జంతు సంబంధిత కుళ్ళిన పదార్థాలతో ఏర్పడినవి.
3. మానవ సంబంధమైనవి
4. వృక్ష సంబంధిత కుళ్ళిన పదార్ధాలతో ఏర్పడినవి.

**2. క్రింది వానిలో సరియైన అంశాలను గుర్తించండి.**
ఎ. సముద్రంలో కలిసే ముందు నది చిన్న పాయలుగా విడిపోయేదాన్ని డెల్టా అంటారు.
బి. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా సుందర్బన్ డెల్టా
సి. సుందర్బన్ డెల్టా పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లో ఉన్నది.
డి. సుందర్బన్ డెల్టా చతురస్రాకారంలో ఉన్నది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**3. కృష్ణా, గోదావరి నదుల ప్రవాహములు ఈ విధముగా ఉంటుంది**
1. పడమర నుండి తూర్పుకు
2. ఉత్తరం నుండి దక్షిణంకు
3. తూర్పు నుండి పడమరకు
4. దక్షిణం నుండి ఉత్తరంకు

**4. భూ స్వరూపాలు అని వేటిని అంటారు?**
ఎ. పర్వతాలు బి. పీఠభూములు
సి. మైదానాలు
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ మరియు సి 4. ఎ,బి మరియు సి

**5. పర్వతముల పుట్టుకను గురించి అధ్యయనం చేయు శాస్త్రంను తెలియజేసేది?**
ఎ. ఓరాలజి బి. ఓరోజోని
సి. ఓరోగ్రఫి
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ మరియు సి



**6. క్రింది వాటిని జతపరచుము**

| కొండలు | విస్తరించి ఉన్న జిల్లాలు |
|---|---|
| 1. అనంతగిరి కొండలు | ఎ. భూపాల పల్లి |
| 2. రాఖి కొండలు | బి. ఆదిలాబాద్ |
| 3. సాత్‌మల కొండలు | సి. జగిత్యాల |
| 4. కిందికత కొండలు | డి. వికారాబాద్ |

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3. 1-సి,2-డి,3-బి,4-ఎ
4. 1-బి,2-డి,3-ఎ,4-సి

**7. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - సున్నితమైన వాలు కలిగిన సమతల విశాల ప్రాంతాలను మైదానాలు అంటారు.
కారణం (ఆర్) - గంగా - సింధు మైదానాలు నదులు మేట వేసిన ఒండ్రు మైదానాలు.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజమైనది.

**8. బంగాళాఖాతానికి ఆనుకొని ఉన్న భాగం**
1. కొంకణ్ తీరం
2. పశ్చిమ తీర మైదానం 3. మలబార్ తీరం
4. తూర్పు తీర మైదానం

**9. కృష్ణా, గోదావరి నదుల జన్మస్థానము**
1. తూర్పు కనుమలు
2. పశ్చిమ కనుమలు 3. తూర్పు తీర మైదానాలు
4. పశ్చిమ తీర మైదానాలు.

**10. తెలంగాణ పీఠభూమి ఏ ప్రాంతంలో ఉన్నది?**
1. మాల్వా పీఠభూమి
2. చోటా నాగపూర్ పీఠభూమి
3. దక్కన్ పీఠభూమి
4. రాయలసీమ పీఠభూమి

**11. పశ్చిమ బెంగాల్ తీర మైదానానికి తూర్పున కలదు?**
1. తూర్పు కనుమలు 2. పశ్చిమ కనుమలు
3. పీఠభూమి 4. బంగాళాఖాతం

**12. హైదరాబాద్ - సికింద్రాబాద్ నగరాలు ఏ ప్రాంతం లోకి వస్తాయి?**
1. ఎగువ తెలంగాణ పీఠభూమి
2. దిగువ తెలంగాణా పీఠభూమి
3. తెలంగాణా తూర్పు కనుమలు
4. తెలంగాణ పశ్చిమ కనుమలు

**13. వరంగల్ - కరీంనగర్ నగరాలు ఈ క్రింది ప్రాంతంలోని భాగం**
1. ఎగువ తెలంగాణ పీఠభూమి
2. దిగువ తెలంగాణా పీఠభూమి
3. తెలంగాణా తూర్పు కనుమలు
4. తెలంగాణ పశ్చిమ కనుమలు

**14. విశాల ఉపరితలాన్ని కలిగి ఉండే ఎత్తైన ప్రదేశాలు?**
1. పర్వతాలు 2. మైదానాలు
3. పీఠభూములు 4. కొండలు.

**15. వీటిపైన అతి తక్కువ సమ ఉపరితలం ఉంటుంది.**
1. డెల్టా 2. మైదానాలు
3. పీఠభూములు 4. పర్వతాలు.

**జవాబులు :** 1.4, 2.3, 3.1, 4.4, 5.3, 6.2, 7.1, 8.4, 9.2, 10.3, 11.4, 12.1, 13.2 14.3, 15.4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

సూర్య
బుధవారం | డిసెంబర్ 11 | 2024

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**డిసెంబరు 2 - డిసెంబరు 8**

- రష్యాకు చెందిన రహస్య ఉపగ్రహం 'కాస్మోస్ 2553' ప్రపంచ దేశాలను కలవరపెడుతున్నది. ప్రస్తుతం డమ్మీ వార్‌హెడ్ (ఆయుధం)తో భూకక్ష్య వెలుపలి హద్దుల్లో సంచరిస్తున్న ఈ ఉపగ్రహం సాయంతో ముమ్మందు క్షిపణులను, అణ్వాయుధాలను ప్రయోగించి శత్రు దేశాలకు చెందిన పలు కీలక ఉపగ్రహాలను నాశనం చేసేందుకు రోదసిలో రష్యా ఓ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.
- ఇరాన్ అంతరిక్షంలోకి స్వదేశీయంగా డిజైన్ చేసి, ఉత్పత్తి చేసిన స్పేస్ టగ్‌ను ప్రయోగించింది.
- ఫ్రాన్స్ పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ప్రధాని మిషెల్ బార్నియర్ సారథ్యంలోని మితవాద మైనారిటీ సంకీర్ణ ప్రభుత్వం మూడు నెలల్లోనే పడిపోయింది.
- అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ(నాసా) చీఫ్‌గా ఎలాన్ మస్క్ వ్యాపార సన్నిహితుడు, ప్రైవేట్ వ్యోమగామి జేర్డ్ ఐజాక్‌మన్ నియమితులయ్యారు.
- దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోయల్ దేశంలో అత్యవసర సైనిక పాలన విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.
- అమెరికన్ ప్రెసిడెంట్ ఎలక్ట్ డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా వ్యవహారాల సలహాదారుగా మస్సద్ బౌలోస్‌ను ఎంపిక చేశారు.
- అమెరికా అధ్యక్ష పదవి నుంచి త్వరలో దిగిపోనున్న జో బైడెన్ తన కుమారుడు హంటర్ బైడెన్‌కు క్షమాభిక్ష ప్రసాదిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు.
- 'లెనాకావిర్' అనే కొత్త యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్‌తో సంవత్సరానికి రెండుసార్లు టీకాలు వేయడం ద్వారా హెచ్ఐవీ ఇన్‌ఫెక్షన్‌ను నివారించవచ్చని దక్షిణాఫ్రికాలో నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్‌లో తేలింది.
- ఇతర వృత్తుల్లో ఉన్నవారితో సమానంగా సెక్స్ వర్కర్లకు కూడా కార్మిక హక్కులను వర్తింపజేస్తూ యూరప్ దేశం 'బెల్జియం' విప్లవాత్మకమైన చట్టాన్ని తీసుకొచ్చింది.
- అంతర్యుద్ధంతో అట్టుడుకుతున్న సిరియాలో అధ్యక్షుడు బషర్-అల్-అసద్ దేశం విడిచి పారిపోయారు. తిరుగుబాటుదారులు దేశాన్ని ఆక్రమించుకున్నారు.

## రాష్ట్రీయం

**డిసెంబరు 2 - డిసెంబరు 8**

- శ్రీహరికోట లోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.
- ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉపయోగపడేలా 'మన బడి' పేరుతో మాసపత్రికను అందుబాటులోకి తెచ్చినట్లు సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు.
- ఆంధ్రప్రదేశ్ డిసెంబరు 7న 71 లక్షల మంది తల్లిదండ్రులతో ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించింది.
- రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం సాయంత్రం 6.05 గంటలకు సచివాలయంలో దాదాపు లక్ష మంది మహిళల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.



- తెలంగాణ తల్లి విగ్రహం రూపాన్ని మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాన్ని బీఆర్ఎస్ అధినేత, మాజీసీఎం కేసీఆర్ తప్పుబట్టారు.






## జాతీయం

**డిసెంబరు 2 - డిసెంబరు 8**

- బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ ఆలయాలపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా మరో ఇస్కాన్ కేంద్రానికి దుండగులు నిప్పుపెట్టారు. అందులోని దేవుడి విగ్రహాలను ధ్వంసం చేశారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా జిల్లాలో ఈ సంఘటన జరిగినట్లు ఇస్కాన్ కోల్‌కతా వైస్ ప్రెసిడెంట్ రాధారామన్ దాస్ తెలిపారు.
- డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది.
- సిరియాలోని ప్రధాన నగరాలను తిరుగుబాటుదారులు ఆధీనంలోకి తీసుకుంటున్న నేపథ్యంలో భారత పౌరులు వీలైనంత త్వరగా ఆ దేశాన్ని వీడాలని భారత విదేశాంగ శాఖ హెచ్చరించింది.
- మహారాష్ట్ర లో నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ లు కూడా ప్రమాణం చేశారు.
- చిన్న, సన్నకారు రైతులకు రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) తనఖా రహిత రుణ పరిమితిని రూ.2 లక్షలకు పెంచుతున్నట్టు ప్రకటించింది.




- భారత దేశపు తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ మిషన్ ప్రయోగం 2026 చివర్లో జరుగుతుందని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ చెప్పారు
- బధిరుల కోసం దేశంలో తొలిసారిగా ఇండియన్ సైన్ లాంగ్వేజ్ (ఐఎస్ఎల్) టీవీ చానల్, చానల్ 31ను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రారంభించారు.
- ఐఎన్ఎస్ తుషిల్ యుద్ధనౌక ఇండియన్ నేవీ చేరనున్నది. ఇది రష్యాలోని కాలినిన్‌గ్రాడ్‌లో జల ప్రవేశం చేసింది.
- ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన వంద నగరాల జాబితా-2024లో భారత్ నుంచి ఢిల్లీ 74వ స్థానంలో నిలిచింది. డాటా అనలిటిక్స్ కంపెనీ యూరో మోనిటర్ ఇంటర్నేషనల్ విడుదల చేసిన తాజా జాబితాలో వరుసగా నాలుగో ఏడాది కూడా పారిస్ టాప్ ప్లేస్‌లో నిలిచింది. మాడ్రిడ్, టోక్యో వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.
- అన్ని వర్గాల ప్రయాణికులకు కలిపి భారతీయ రైల్వే సంవత్సరానికి రూ. 56,993 కోట్లను టికెట్లపై రాయితీగా అందిస్తున్నట్టు రైల్వే మంత్రి అశ్వనీవైష్ణవ్
- బీఫ్ వడ్డన, వాడకంపై నిషేధం విధించాలని అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది.
- పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీదళ్ అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై అమృత్‌సర్ స్వర్ణ దేవాలయంలో హత్యాయత్నం జరిగింది.
- బంగ్లాదేశ్‌లోని భారత హై కమిషనర్ ప్రణయ్ వర్మకు బంగ్లాదేశ్ సమన్లు జారీ చేసింది.
- ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.
- ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ 'వర్డ్ ఆఫ్ ది ఇయర్-2024'గా బ్రెయిన్ రాట్(brain rot)ను ప్రకటించింది.
- అడిలైడ్ టెస్ట్ లో విజయంతో WTC స్టాండింగ్స్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానం చేరుకుంది. భారతదేశం మూడవ స్థానానికి పడిపోయింది.

## విద్య, ఉద్యోగ సమాచారం




**తెలంగాణ టెట్ సిలబస్ విడుదల..**


తెలంగాణ రాష్ట్రంలో టీజీ టెట్ 2025 పరీక్షకు సంబంధించి సిలబస్ విడుదలైంది. జనవరి 1 నుంచి 20వ తేదీల మధ్య నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఆన్‌లైన్ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. పేపర్-1,2లకు సంబంధించి సిలబస్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. గత టెట్‌కు, తాజా టెట్ సిలబస్‌కు ఎటువంటి మార్పు లేదు. టెట్ పేపర్-1కు 94,335.. పేపర్-2కు 1,81,438.. మొత్తం 2,75,773 మంది దరఖాస్తు చేసుకున్నారు.

**టీజీ టెట్ వాయిదాకు విజ్ఞప్తి..**

జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత కోసం యూజీసీ నెట్ డిసెంబర్ 2024 సెషన్ పరీక్షను జనవరి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ షెడ్యూల్ విడుదల చేసింది. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో టీచర్ పోస్టులకు అర్హత కోసం టీజీ టెట్ 2025 పరీక్షను జనవరి1వ తేదీ నుంచి 20వ తేదీల మధ్యలో నిర్వహిస్తామని రాష్ట్ర విద్యాశాఖ వెల్లడించింది. దీంతో రెండు పరీక్షలు ఒకే షెడ్యూల్లో ఉండటంతో అభ్యర్థుల్లో అయోమయం నెలకొంది. జాతీయ స్థాయిలో జరిగే పరీక్ష వాయిదా వేయడం కుదరదు, కాబట్టి రాష్ట్రస్థాయిలో నిర్వహించే టీజీ టెట్ 2024 పరీక్షను వాయిదా వేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌లో 188 ఉద్యోగాలు**

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ 188 పోస్టుల భర్తీ కు నోటిఫికేషన్ విడుదల చేసింది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు డిసెంబర్



22వ తేదీన రాత పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ చూడొచ్చు.

**ఫిబ్రవరి 23న గురుకుల 5వ తరగతి ఎంట్రన్స్ టెస్ట్..**

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ సంక్షేమ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ డిసెంబర్ 18వ తేదీన విడుదలకానుంది. గురుకుల ఐదో తరగతి ప్రవేశాలు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2025 వచ్చేఏడాది ఫిబ్రవరి 23న నిర్వహించనున్నట్లు ప్రాథమికంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

**యూజీ, పీజీ కోర్సుల ప్రవేశాలకు కొత్త మార్గదర్శకాలు**

యూజీ, పీజీ కోర్సుల ప్రవేశాలు, వ్యవధి, అర్హతలకు సంబంధించి పలు కీలక సంస్కరణలను యూజీసీ ప్రతిపాదించింది. ఈ మేరకు కొత్త మార్గదర్శకాలతో కూడిన ముసాయిదాను ప్రకటించింది. ఇవి చాలావరకు విదేశీ వర్సిటీల విద్యా విధానాలను పోలిఉన్నాయి. గతంలో చదివిన కోర్సుతో సంబంధం లేకున్నా.. నచ్చిన కోర్సును డిగ్రీ, పీజీలో ఎంచుకునే వీలు కల్పించింది. ఏడాదికి రెండుసార్లు ప్రవేశాలు, ఏకకాలంలో రెండు కోర్సులు చదివే అవకాశం కల్పించాలనే వెసులుబాటును కూడా ఈ ముసాయిదాలో పొందుపరిచారు. ఈ సంస్కరణల ద్వారా దేశ ఉన్నత విద్యా వ్యవస్థను ప్రపంచ ప్రమాణాలను చేరుకునేలా చేస్తామని యూజీసీ చైర్‌పర్సన్ జగదీశ్ కుమార్ పేర్కొన్నారు.

ఉన్నత విద్యా సంస్థల్లో చేరికకు విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో ఏడాదికి రెండు సార్లు అడ్మిషన్లు నిర్వహించడానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్ణయించింది. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కేరళ, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ పంజాబ్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ రాజస్థాన్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, తేజ్‌పూర్ యూనివర్సిటీ, నాగాలాండ్ యూనివర్సిటీలు.. ఈ మేరకు ఏడాదికి రెండుసార్లు అడ్మి షన్లు నిర్వహించాలని నిర్ణయించాయి. ఈ అడ్మిషన్లు ప్రతి ఏడాది జూలై/ఆగస్టు, జనవరి/ఫిబ్రవరిలో జరుగుతాయి. అలాగే విద్యార్థి 12వ తరగతి లేదా ఇంటర్, డిగ్రీలో ఏ సబ్జెక్టు చదివాడనే దానికి సంబంధం లేకుండా డిగ్రీ, పీజీ చేసే అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం జాతీయ స్థాయిలో లేదా వర్సిటీ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షలో అర్హత సాధిస్తే సరిపోతుంది.

విద్యార్థులు డిగ్రీ కోర్సులో మొత్తం క్రెడిట్లలో 50 శాతం కోర్సులోని ప్రధాన సబ్జెక్టుల నుంచి పొందాల్సి ఉంటుంది. మిగతా 50 శాతం క్రెడిట్లను స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అప్రెంటిస్‌షిప్, బహుళ సబ్జెక్టుల నుంచి పొందొచ్చు. అలాగే ఏక కాలంలో ఒక విద్యార్థి రెండు డిగ్రీ లేదా పీజీ కోర్సులను చదివే అవకాశం కూడా ఉంటుంది. డిగ్రీ కోర్సు వ్యవధిని తగ్గించుకునేందుకు, అలాగే పెంచుకునేందుకు వీలు కల్పిస్తారు. ఇందుకోసం యాక్సెలరేటెడ్ డిగ్రీ ప్రోగ్రాం (ఏడీపీ), ఎక్స్‌టెండెడ్ డిగ్రీ ప్రోగ్రాం(ఈడీపీ) విధానాలను ప్రవేశపెట్టనున్నారు. యూజీసీ ఈ మేరకు కొత్త మార్గదర్శకాల్లో పేర్కొంది.

**సివిల్స్ మెయిన్స్ ఫలితాలు...**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ upsconline.nic.in, upsc.gov.inలో చూసుకోవచ్చు. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే విడుదల చేయనున్నారు.